క్లుప్తంగా

వైభవంగా చండీయాగం



మరికల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ లక్ష్మీనర సింహస్వామి ఆలయ ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం భక్తులు చండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా సుం దరయ్య శర్మ, మాణిక్యప్రభు శర్మ, శివరామప్ర సాద్, నాగరాజ్‌శర్మ, వసంత్‌కుమార్, సిద్ధార్థ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అవరణలో 21 మంది దం పతులచే చండీయాగం, సుదర్శన హోమం, సామూహిక సత్యనారాయణ వ్రతం చేయిం చారు. భక్తులకు తీర్థప్రసాదలతో పాటు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవనభృతి చెల్లించాలని నిరసన

ధన్వాడ: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ రంగ కార్మికులకు జీవ నభృతి వెంటనే చెల్లించాలని శుక్రవారం తహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు రాజు మాట్లాడుతూ.. వ్యవ సాయం రంగలో 85 శాతం చిన్న, సన్న కారు రైతులు ఉండగా, 50 శాతం వ్యవసాయ కూలీలు ఉన్నారన్నారు. వారందరికి జీవనభృ తి కింద ప్రభుత్వం వెంటనే రూ. 12 వేలు అం దజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాము, కృష్ణయ్య, రామచంద్రయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఉసిరి చెట్లకు పూజలు

మరికల్: కార్తీక మాసం సందర్భంగా మహి ళలు శుక్రవారం ఉసిరి చెట్లకు పూజలు చేశారు. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో మరికల్‌లో ఉసిరి చెట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసి వన భోజన కార్యక్రమం నిర్వహించారు.

గుట్కా పాకెట్లు పట్టివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలో శ్రీకాంత్‌కి చెందిన కిరాణా దుకాణంలో శుక్రవారం టాస్ క్‌ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయు క్తంగా దాడులు నిర్వహించారు. దాడిలో రూ.13,800 విలువ గల ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్దా, గుట్కా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యజమాని శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మక్తల్: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నింబధనలు పాటింటాలని జిల్లా వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రుబీనా బేగం అన్నారు. పట్టణంలో వెనుకబ డిన తరగతుల శాఖ-రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాహన దారులు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నర్వ: మండలంలోని లంకాల్ గ్రామానికి చెం దిన మండ్ల సాయన్నకు మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య చికిత్సకు అవస రమైన రూ.4 లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుం బానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కోస్గి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లకు చెందిన దివ్యాంగ విద్యార్థి జోసెఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ రాధిక తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యా ర్థి జోసెఫ్‌ను జీహెచ్‌ఎం రామకృష్ణారెడ్డి, పీడీ రాధిక, ఉపాధ్యాయులు అభినందించారు.

రగ్బీ పోటీలకు ఎంపిక..

ధన్వాడ: మహబూబ్‌నగర్‌లో ఈ నెల 30 నుం చి డిసెంబర్ 2 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ రాజారం తెలిపారు. ఈ సందర్భం గా పోటీలకు ఎంపికైన శివ, మోహన్‌ను ఉపా ధ్యాయులు అభినందించారు,

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

కృష్ణా: ప్రభుత్వ పథకాలపై శుక్రవారం మం డల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక కళాకా రులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవ గాహన కల్పించారు. సమాచార పౌర సంబ ధాల శాఖ అధికారి రషీద్ ఆధ్వర్యంలో జాన పద నృత్యల ద్వారా గృహలక్ష్మీ, మహాలక్ష్మీ, గృ హజ్యోతి తదితర పథకాల గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, కళాకారులు రవిశంకర్, కిరణ్, నర్సింహా, బాలయ్య, లక్ష్మీ, అరుణ, జ్యోతి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మాగనూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఎంఈవో అనిల్‌గౌడ్ సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. సరకులు పరిశీలిం చి, విద్యార్థులకు ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన కూర గాయలతో కూడిన ఆహారం అందించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు దుస్తులు పంపిణీ చేశారు.

కృష్ణా: మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ కలీల్ సందర్శించారు. మధ్యాహ్న భోజ నాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శేఖర్, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దూరు: విద్యార్థులకు శుభ్రమైన, పౌష్టికాహారం తో కూడిన భోజనం అందించాలని ఎన్‌ఫోర్స్‌మెం ట్ డీటీ అనంద్ వంట ఏజెన్సీ మహిళలకు, ఉపా ధ్యాయులకు సూచించారు. మాగనూరు పాఠశాల ఘటన నేపథ్యంలో శుక్రవారం ఆయన మద్దూరు బాలికల ఉన్నత పాఠశాల, పెదిరిపాడ్ కేజీబీవీ, నాగిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా ఎంపీడీఓ నర్సింహారెడ్డి మం డలంలోని గుండ్ల లక్ష్మిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మద్దూరులో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు



మాగనూర్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ అనిల్ గౌడ్



గుండ్లలక్ష్మీపల్లిలో పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ నర్సింహారెడ్డి

కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు

మక్తల్: సమాజంలో కష్టపడి పనిచేసే వారికే గుర్తిం పు ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల మండలం సంగంబం డ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా మక్తల్ శ్రీకన్యకాపరమేశ్వర ఆలయం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్‌ఎం వెంకటటేశ్వర్ల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు విద్యార్థులపై ప్రేమ అభిమానం, తన పిల్లలుగా భావించి విద్య నేర్పేవారన్నారు. అనంరతం వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో



హెచ్‌ఎం వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్ర కాంత్ గౌడ్, కట్ట సురేష్, బీంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పరందరాములు, రవీందర్, విజయ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

నారాయణపేట: ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల్లో భాగంగా శనివారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే రైతు పం డుగ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీవీ ఆర్ భవన్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హరినారాయణ్ భట్టాడ్, మనోహర్ ప్రసాద్ గౌడ్, సరాఫ్ నాగరాజు పాల్గొన్నారు.

మద్దూరు: మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా, కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి,



జిల్లా కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతున్న కుంభం శివకుమార్‌రెడ్డి

వెంకట్, అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మద్దూరు ఏర్పాటు చేసినా విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని కోరారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల బంద్

మక్తల్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్య లపై పాఠశాలలను 30వ తేదిన నిర్వహించనున్న పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని పీడీఎ స్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ అన్నారు. శుక్ర వారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో గురుకుల, హాస్టల్ ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం సక్రమంగా విద్యార్థులకు భోజనం అందించడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బంద్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నయీం, అజ య్, మహేష్, శివ తదితతరులు పాల్గొన్నారు.

మాగనూర్: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో పిలుపునిచ్చిన విద్యా సంస్థల బంద్‌ను విజయ వంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నయుం, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్



మాగనూరులో మాట్లాడుతున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపునిచ్చి నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అజయ్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నారాయణపేట: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నూతన కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ జిల్లా ద్వితీయ మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా లొట్టి శ్రీను, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు, కార్యదర్శిగా టి. మాధవ్, సహాయ కార్యదర్శులు, వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యు లను ఎన్నుకున్నారు. అదే విధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అను బంధ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ (టీబీజేఏ) జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోఫీ, ఉపాధ్యక్షుడిగా జమ్మీతల్ అలీ తదితర సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రైతు సదస్సులతో రాజు కాలేరు

నారాయణపేట: రైతు సదస్సులతో రైతు రాజు ఎలా అవుతాడని, పూర్తి స్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతును అప్పుల బూజు పట్టిస్తున్నారని అఖిల భారత ప్రగతిశీల రైతు సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల సందర్భంగా రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం, రైతులపై ప్రభు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

త్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థమవుతుంద న్నారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాదిరి ఎన్నికలు

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ ఉన్నత పాఠశా లలో శుక్రవారం నిర్వహించిన మాదిరి ఎన్నికలు నిజమైన ఎన్నికల వలే నిర్వహించారని ప్రధానోపా ధ్యాయుడు గణేష్‌సింగ్ అన్నారు.(ఎస్‌వీఈఈపీ)సి స్టమేటిక్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోలర్స్ కార్యక్రమం లో భాగంగా ఈ మాదిరి ఎన్నికలను నిర్వహించి నట్లు తెలిపారు. తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోనే విధంగా అవగాహన కార్య క్రమం నిర్వహించినట్లు తెలిపారు. నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థికి గుర్తు కేటాయించడం, నామినేషన్, ఉపసంహరణ, ఎన్నికల నిర్వహణ, ఫలితాలు తదితర అంశాలను పూర్తి స్థాయిలో నిర్వ హించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ ఉపాధ్యాయులు శ్రీని వాసులు, తిరుమలరావ్, చంద్రశేఖర్, రాజన్న, రవి, ఆనంద, నర్మద, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు నేర్పాలి

కోస్గి: నేటి తరం పిల్లలకు చిన్నతనం నుంచే హిం దూ సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుందామని వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయిలో భగ వద్గీత శ్లోక పఠన పోటీలు నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంక ట్రాములు, ఆధ్యాత్మిక వేత్త రఘోత్తమాచార్య తదితరులు పాల్గొన్నారు.

ఏం మేలు చేశారని రైతు పండుగ

కోస్గి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుం డానే ఏడాది పాలన పూర్తి చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏం మేలు చేశారని రైతు పం డుగ పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు లకు రైతు భరోసా ఇస్తామని, రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించి నేటికి అమలు చేయ కుండా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండుగ నిర్వహించడం విడ్డూరంగా ఉంద న్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి, కోటకొండ రాము, సీబీ వెంకటేష్, శ్రీకాంత్, నాయకులు బద్రీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన

నారాయణపేట రూరల్: ప్రతి విద్యార్థికి ఓటర్ నమోదుపై పూర్తి అవగాహన ఉండాలని తహసీ ల్దార్ అమరేందర్ కృష్ణ అన్నారు. మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్ర వారం ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పనులు ప్రారంభించాలి

నారాయణపేట: వెనుక బడిన నారాయణపేట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా మంజూరు చేసిన పేట కొడంగల్ ఎత్తిపో తల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని సీపీ ఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో బలరాం , ఆంజనేయులు గౌడ్, గోపాల్, కాశప్పలు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మాగనూర్: మండలంలోని వడ్వాట్ గేట్ శివా రులోని శ్రీబసవేశ్వర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పత్తి మిల్లులో శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోలు కేం ద్రాన్ని మార్కెట్ కమిటీ కార్యదర్శి రవికుమార్ ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ. 7,521 ఇస్తుందన్నారు. తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పత్తి విక్రయానికి వచ్చే రైతులు పాస్ బుక్ జిరాక్స్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకు రావాలని తెలిపారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివారెడ్డి 61వ జన్మదిన వేడుకలు శుక్ర వారం రాత్రి జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కుంభం శివకుమార్‌రె డ్డితో కలిసి శివారెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. కార్యక్రమంలో సుధాకర్, బండి వేణుగో పాల్, తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో సత్యశోధన పాదయాత్ర

మరికల్: అక్టోబర్ 2న జోగుళాంబ అలంపూర్ నుంచి ప్రారంభమైన బాపు బాటలో..సత్యశోధన పాదయాత్ర శుక్రవారం 60వ రోజు మరికల్ మం డలంలోకి చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు, పాఠశాల విద్యార్థులు సత్యశో ధన పాదయాత్ర నిర్వాహకులు రిటైర్డ్ డీఈవో విజ య్‌కుమార్ బృందానికి ఘన స్వాగతం పలికారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపు చూపిన బాటలో విద్యార్థులతో పాటు యువత నడవాలన్నారు. ముఖ్యంగా మారుతున్న కాలనుగుణంగా యువత మద్యం, మత్తు అలవాటు పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక విలు వతో కూడిన విద్య అభివృద్ధి చేయాలని సూచిం చారు. చేనేత వస్త్రదారణను ప్రోత్సహించుట,



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

స్వదేశీ వైద్యం, యోగా, పౌష్టికాహారం అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆనంద్, సూర్యమోహన్‌రెడ్డి, హరీష్, రాంప్రకాష్ గుప్తా, రామకృష్ణ, సత్యన్న, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలంటూ కార్మికుల నిరసన

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాగనూర్ తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి తహ సీల్దార్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు పి. ఆంజనేయులు మాట్లాడుతూ.. పెం డింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వెంటనే విడు దల చేయాలని కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాం డ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్య క్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయ కులు మైముద, ఉమాదేవి, సుమిత్ర, దండు లక్ష్మి, సారా గంగమ్మ, శాంతమ్మ, తిప్పమ్మ, నాగేంద్రమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజనం బిల్లులు వెంటనే చెల్లించాలని శుక్రవారం ఎంఈవో కార్యాలయం ఎదుట భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భోజన కార్మిక సం ఘం నాయకుడు గూప వెంకటేష్ మాట్లాడుతూ.. 8 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వకుం డా ఏజెన్సీ కార్మికులతో ప్రభుత్వం ఆటలు ఆడు తుందన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు భోజనం



మరికల్‌లో నిరసన తెలుపుతున్న కార్మికులు

పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో కార్మికులు అనిత, రాధ, ఆంజనేయులు, రాజేశ్వరీ, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెం టనే విడుదల చేయాలని శుక్రవారం స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు. గత తొమ్మిది నెలలుగా పెం డింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయా లన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అమరేందర్ కృష్ణకు అం దజేశారు. కార్యక్రమంలో యాదమ్మ, ఇందిరా, అం జయ్య గౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో విజ్ఞానం మెరుగు

ఊట్కూరు: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం మాధవి మాట్లాడుతూ.. గణిత పోటీల్లో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి మంచిపేరు తీసు కురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఆనంద్, ప్రేమకుమారి, చంద్రారెడ్డి, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

కోస్గి రూరల్: పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం మరింత వృద్ధి చెందడంతో పాటు సృజనాత్మకత వెలికితీయవచ్చని గుండు మాల్ మండల విద్యాధికారి శేఖర్ రెడ్డి అన్నారు. గణిత ఫోరం ఆధ్వర్యంలో పోటీ పరీక్ష నిర్వహిం చారు. కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం మండల అధ్యక్షురాలు కవిత, లక్ష్మీ నారాయణ, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల అవరణలో గణితంపై విద్యార్థులకు శుక్ర వారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భం గా హెచ్‌ఎం నాగరత్నమ్మ మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాల్లో భాగం గా 10వ తరగతి విద్యార్థులకు గణితంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సురేష్, నరసింహయ్య, స్వాతి, గీత, స్వరూప,



ఊట్కూరులో గణితం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి మండల విద్యా అధికారి అంజనేయులు అన్నారు. తెలం గాణ మేథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణితం టాలెంట్ టెస్టు నిర్వహించారు. భూనీడు ఉన్నత పాఠశాలల్లో టెస్ట్ నిర్వహించారు.

నర్వ: విద్యార్థులు గణితంపై ఆసక్తి కనభరిస్తే సుల భమేనని ఎంఈఓ రామకృష్ణ అన్నారు. శుక్రవారం నర్వలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణితం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలిన నాయకులు

కృష్ణా: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ కార్యక్రమానికి మండలం లోని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక వాహనాల్లో బయలు దేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు శివరాజ్‌పాటిల్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన దీక్ష వల్లే తెలం గాణ రాష్ట్రం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అంబ్రేష్, శివప్ప, చెవిటోళ్ల సురేష్ ,సంతోష్, చెన్నయ్యగౌడ్, వెంకటేష్, నర్సిం హారెడ్డి ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించే దీక్షదివస్‌కు మరికల్ మండల బీఆ ర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసి దిక్ష వల్లే ప్రత్యేక రాష్ట్ర సాధ్యమైందని బీఆర్ఎస్ నాయకులు బసంత్, రామస్వామిలు అన్నారు. జిల్లా కే ంద్రంలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమానికి తరలివెళ్తున్నట్లు తెలిపారు.



కృష్ణా మండలం నుంచి తరలిన బీఆర్ఎస్ నాయకులు

కొత్తపల్లి: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి శుక్రవారం మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సమక్షంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో తరలివెళ్లారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు, అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునుంచే శివాలయాల్లో లింగానికి పంచామృతాభిషేకం, బిల్వార్చన తదితర క్రతు వులు నిర్వహించారు. మహంకాళి, అంబా భవాని, చౌడేశ్వరి, లోకాయపల్లి లక్ష్మమ్మ, సింగారం గిరి పీఠం భవానీమాత, కోటకొండ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



శివలింగేశ్వర ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి

నారాయణపేట: అన్ని అర్హతలు కలిగి ఉన్న కోట కొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిం చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బల రామ్, సీపీఎం జిల్లా నాయకుడు బాలప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యా లయంలో నిర్వహించిన సమావేశంలో వారు



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట కొండను మండల కేంద్రంగా ప్రకటించాలని 155 రోజులపాటు రిలే దీక్షలు చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.